తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, మార్చి 01, 2025 | సంపుటి-1 సంచిక-79 పేజీలు - 8

The Largest Readers Local Digital Daily




## ఆర్టీసీ డ్రైవర్‌కు

# సిక్ లీవు మంజూరు

- సిరి కథనానికి స్పందించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్
- డిపో అధికారుల తీరుపై ఆగ్రహం
- వెంటనే సిక్ లీవు మంజూరు చేయాలని ఆదేశం
- ఉద్యోగులకు అండగా ఉంటామన్న ఎండీ
- సిరి యాజమాన్యానికి అభినందన వెల్లువ

ఆర్టీసీ డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో గాయపడితే సిక్ లీవు మంజూరు చేయకుండా సతాయింపులకు గురి చేసిన నర్సాపూర్ ఆర్టీసీ డిపో అధికారులపై ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరి దినపత్రికలో సజ్జనార్ సారూ...ఇదేం న్యాయం.. అనే కథనానికి ఆయన స్పందించారు. నర్సాపూర్ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న దయానందగౌడ్ ఈనెల 22న విధులు నిర్వహించుకొని బైక్‌పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో తార్నాకలోని ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్ళాడు. అదేరోజు సిక్ లీవు కోసం బాధితుని భార్య నర్సాపూర్ డిపోకు వెళ్ళి సిక్ లీవు కోసం పెట్టుకున్న దరఖాస్తును పంపించాలని కోరగా అధికారులు నిర్లక్ష్యం వహించారు. నాలుగు రోజులుగా కుటుంబీకులను తిప్పుకుంటూ వేధింపులకు గురి చేసిన విషయాన్ని సిరి దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చింది. దీంతో స్పందించి ఆర్టీసీ ఎండీ సజ్జనార్.. తన పీఆర్‌వోతో నర్సాపూర్, మెదక్ డిపో మేనేజర్లకు ఫోన్ చేసి వెంటనే బాధితునికి సిక్ లీవుపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో వెంటనే మెదక్ డిపో మేనేజర్ పేరుమీద డ్రైవర్ దయానందగౌడ్‌కు సిక్ లీవు మంజూరు లేఖ అందించారు. అంతేగాకుండా బాధితునితో మాట్లాడి అండగా ఉంటామని, కోలుకున్న తర్వాతనే విధులకు రావాలని తెలిపినట్లు సమాచారం. కాగా ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చి బాధితునికి న్యాయం జరిగేలా చేసిన సిరి దినపత్రిక యాజమాన్యానికి ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు అభినందనలు తెలిపారు. సిరి పత్రిక అనేక సామాజిక సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ అచిరకాలంలోనే మంచి గుర్తింపు పొందిందని కొనియాడారు.

- నర్సాపూర్, ఫిబ్రవరి 28(సిరిన్యూస్)



## మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి
# ప్రముఖుల పరామర్శ

**ఇంటికి వెళ్ళి పరామర్శించిన మంత్రి దామోదర రాజనర్సింహ్మ, మాజీ మంత్రి హరీష్‌రావు**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 28(సిరిన్యూస్):** నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత చిలుముల మదన్‌రెడ్డిని ప్రముఖులు శుక్రవారం నాడు ఆయన స్వగృహంలో పరామర్శించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ్మ స్వయంగా వెళ్ళి పరామర్శించారు. మదన్‌రెడ్డికి ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలిసిందే. ఆయన ఆరోగ్య విషయాలను మంత్రి దామోదర రాజనర్సింహ్మ అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రితో పాటు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మెదక్, నారాయణఖేడ్ ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్‌రావు, పట్లోళ్ల సంజీవ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

### మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శ

గుండె శస్త్ర చికిత్స అనంతరం కోలుకుం టున్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి పరామర్శించారు. మదన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని పలు సూచనలు చేశారు.



## కళ్యాణం కడు రమణీయం!

**కేతకిలో పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి కళ్యాణం**

- హాజరైన భక్తజనం
- శివ నామస్మరణతో మారుమ్రోగిన ప్రాంగణం
- ఘోషించిన వేదమంత్రాలు

3






## సంగారెడ్డి జిల్లాకు
# ఉప రాష్ట్రపతి

- మార్చి 2న కంది ఐఐటీకి రాక
- ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష

4

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దు
- పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి

2



## కాంగ్రెస్‌లో కష్టపడ్డవారికి
# గుర్తింపు

- యువతకు పెద్దపీట
- రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిసిన నీలం మధు


2

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 28(సిరి న్యూస్)**ః విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. సంగారెడ్డి పట్టణం లోని అంబేద్కర్ స్టేడియం సమీపం లోని శివాజీనగర్ లో ఉన్నషెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ క్రాంతి శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిచెన్ షెడ్డును, డైనింగ్ హాలు, స్టోర్ రూమ్ లో నిత్యావసర వస్తువులను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున చదువుపై విద్యార్థులు దృష్టిసారించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.








# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దు
- పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు
- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 28(సిరిన్యూస్)** కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సీ.ఎస్ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్లు కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సీఎస్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు, కాపీయింగ్ కు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్ లతో పాటు కేంద్రాలను తనిఖీ చేసేందుకు వెళ్లే అధికారులు సైతం సెల్ ఫోన్ లు తీసుకెళ్లకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలోనూ పరీక్షల నిర్వహణ తీరును చీఫ్ సూపరింటెండెంట్ లు నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏఎన్ఎం లు, ఆశా వర్కర్ లతో పాటు ఏ ఒక్కరు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసివేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి, అదనపు ఎస్పీ సంజీవ్ రావు, డీఈఓ వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద రామ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కష్టపడ్డవారికి గుర్తింపు

- యువతకు పెద్దపీట
- రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన నీలం మధు






సంగారెడ్డి, ఫిబ్రవరి 28 (సిరి న్యూస్)ః తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల నూతన ఇన్చార్జిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి నటరాజన్ ను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో నీలం మధు పాల్గొని నూతన ఇంచార్జికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ నూతన ఇన్చార్జిగా నియమితులైన మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో యువతకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒకరికి కాంగ్రెస్ లో గుర్తింపు ఉంటుందనడానికి మీనాక్షి నటరాజన్ నియామకం ఉదాహరణగా ఆయన అభివర్ణించారు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 28 సిరి న్యూస్ః** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని కమిషనర్ మధుసూదన్ రెడ్డి శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న ప్రజలంతా పారిశుధ్య కార్మికులకు సహకరించాలని తడి చెత్త, పొడి చెత్త పారిశుధ్య వాహనాల్లో వేయాలని ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే అంటు రోగాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని ప్రతి ఒక్కరూ దీన్ని దృష్టిలో పెట్టుకొని పరిశుభ్రతను పాటించాలని ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోక తప్పదని పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పేర్కొన్నారు.





# కళ్యాణం కడు రమణీయం!

- హాజరైన భక్తజనం
- శివ నామస్మరణతో మారుమ్రోగిన ప్రాంగణం
- ఘోషించిన వేదమంత్రాలు

## కేతకిలో పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి కళ్యాణం



**ఝరాసంగం, ఫిబ్రవరి 28(సిరి న్యూస్):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం పార్వతి సంగమేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో చూడముచ్చటగా అలంకరించిన పచ్చటి అరటి చెట్లు, మామిడి ఆకుల తోరణాలు, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తూ మంగళ వాయిద్యాలు అశేష భక్త జనాల మధ్య అమ్మవారి మంగళ సూత్రధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజ తో పాటు దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు అర్చనలతో కేతకి ఆలయం భక్తులతో ఓం నమశ్శివాయ నామస్మరణతో మార్మోగింది. కోరికలు తీరుస్తూ భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ పార్వతీ సమ్మేత సంగమేశ్వర స్వామిని చూసేందుకు భక్తులు బారులు తీరారు. కళ్యాణ మహోత్సవానికి అశేష భక్త జనంతో పాటు మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు హాజరయ్యారు. పార్వతీ సంగమేశ్వర కళ్యాణం చూద్దాం రారండి అనే భావనతో భక్తుల సమక్షంలో కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు ముగించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో 75 మంది దంపతులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవానికి హాజరైన వారందరికీ పార్వతీ సంగమేశ్వర ఆశీస్సులతో పాటు పసుపు కుంకుమ తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సి.ఎఫ్.వో (జాతర పర్యవేక్షకులు) సులోచన, ఇన్స్పెక్టర్ రంగారావు, కేతకీ ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప,చాకరిమెట్ల ఈవో సారా శ్రీనివాస్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత హనుమంతరావు పాటిల్, మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మాజీ ఎంపీటీసీ రజిని ప్రియ సంతోష్ పాటిల్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రుద్రప్ప పాటిల్,గ్రామ పెద్దలు గాలప్ప పటేల్, ఈదులపల్లి శేఖర్ పటేల్,మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్లు భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



# సొంతగూటికి తిరుగుముఖం




## పొట్టకూటికోసం వలస వెళ్లిన గిరిజనులు

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 (సిరి న్యూస్):**

నారాయణఖేడ్ గత సంవత్సరం నవంబర్ డిసెంబర్ మాసాల్లో జహీరాబాద్, సంగారెడ్డి, మెట్టుపల్లి, నిజాంబాద్, కర్ణాటకలోని బీదర్, మెదక్ లోని ముంబోజిపల్లి, చక్కెర కర్మాగారాలకు ఎడ్లబండ్లు పిల్ల పాపలతో వలస వెళ్లిన గిరిజనులు తిరుగు ముఖం పట్టారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎలాంటి పరిశ్రమలు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పేదలే అధికంగా ఉండడం జిల్లాలో కెల్లా గిరిజనుల జనాభా ఇక్కడే ఎక్కువ 167 రెవెన్యూ గ్రామాలు ఉంటే తండాలు 108 ఉన్నాయి. గిరిజనుల జనాభా సుమారు 60 వేల వరకు ఉంటుంది. ఉద్యోగ అవకాశాలు అంతంత మాత్రమే కావడం ఉపాధి హామీ పనులు తాండల్లో చేపట్టకపోవడంతో అనాదిగా ఏట చేరుకు నరికే సీజన్ వచ్చిందంటే చాలు నియోజకవర్గంలోని గిరిజన తండాలు ఖాళీ అవుతాయి. పని చేతకాని వృద్ధులు చదువుకుంటున్న పిల్లల్లో కొంతమంది మాత్రమే స్థానికంగా ఉంటారు. చాలామంది పిల్లలు ఆలనా పాలన చూసేవారు లేకపోవడం మరికొందరు పసిపిల్లలు ఉంటే పనులు చేస్తున్నప్పుడు పిల్లలను ఆడిస్తారని భావంతో తల్లిదండ్రులు బడులు మాన్పించి మరి వెంట తీసుకు వెళుతుంటారు. ఏటా దసరా దీపావళి అనంతరం చక్కెర కర్మాగారాలు తెరుసుకోగానే వలసలు ప్రారంభమవుతాయి. ప్రతిసారి ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ఉపాధి అవకాశం కోసం స్థానికంగా పరిశ్రమాలు ఏర్పాటు చేసి వలసలు నివారిస్తామని హామీలు ఇస్తున్న నేటికీ నెరవేర్చలేదు. వలస విషయం ఎన్నికల హామీగానే మిగిలిపోతుంది. చెరుకు కోత సీజన్ ప్రారంభం నుంచి ముగిసే వరకు అంటే నాలుగు నెలల వరకు వారు ఏట పాఠశాలలు కళాశాలలకు వెళ్లకపోతుండడంతో చదువులో వెనుకబడుతున్నారు. ఏటా ఇలా మధ్యలో చదువు నిలిపి వేస్తుండడంతో విద్యలో అనేకమంది రాణించలేక పదో తరగతి ఇంటర్లోనే చదువులు మానేస్తున్నారు. వర్ష బావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్లో పంటల దిగుబడులు గణనీయంగా తగ్గాయి. దీంతో గిరిజన తాండాలు వలస వెళ్లారు. ఇప్పుడు ఒక్కొక్కరుగా ఇంటి బాట పట్టారు. నాలుగు నెలలు ఎండలో చెరుకు నరికి సంపాదించుకు వచ్చిన డబ్బులతో వర్షాకాలం వరకు కూర్చొని తినడమే ఉంటుందని వారు తెలిపారు. చేయడానికి ఇక్కడ ఏపనులు లేవు అందుకనే వలస వెళ్తామని అన్నారు. ఆ వచ్చిన డబ్బులతో ఈ వర్షాకాలం వచ్చేవరకు వాటిని పొదుపుగా వాడుకుంటూ కాలం వెల్లదీస్తామని అన్నారు.

## వాటర్ ట్యాంకర్‌ను ఢీ కొని
# యువకుడు మృతి



**సదాశివపేట, ఫిబ్రవరి 28 సిరి న్యూస్:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన సదాశివపేట పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సదాశివపేట గురునగర్ కాలనికి చెందిన సాయికార్తీక్ (18) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం. తన స్నేహితుని స్కూటీపై గురునగర్ కాలనీ నుండి సదాశివపేట బస్టాండ్ వైపు వస్తుండగా మార్గ మధ్యంలో అస్రా కాంప్లెక్స్ ముందు జహీరాబాద్ నుండి సదాశివపేట వెళ్ళు రోడ్డు ప్రక్కన గల డివైడర్ మధ్యలో మొక్కలకు నీళ్లు పట్టుచున్న మున్సిపాలిటీ ట్రాక్టర్ నీళ్ల ట్యాంకర్ ను వెనుక నుండి ఢీకొట్టగా మృతుడు సాయి కార్తిక్ తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ లో సంగారెడ్డి గోకులాసుపత్రికి తీసుకొని వెళ్లగా అప్పటికే చనిపోయినాడని డాక్టర్లు చెప్పారని పోలీసులు తెలిపారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



**ఝరాసంగం ఫిబ్రవరి 28 సిరి న్యూస్:** విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్.ఐ టీ.నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఏసురత్నం (56) అనే వ్యక్తి గ్రామంలో చర్చి నూతన భవన నిర్మాణంకు నీళ్లు పడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యారు. దీంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్.ఐ తెలిపారు. భార్య శోభ రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఆయన వివరించారు.




# సంగారెడ్డి జిల్లాకు ఉప రాష్ట్రపతి

- మార్చి 2న కంది ఐఐటీకి రాక
- ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష

**సంగారెడ్డి, ఫిబ్రవరి 28(సిరిన్యూస్)** భారత ఉపరాష్ట్రపతి జగదీష్ దన్కడ్ సంగారెడ్డి జిల్లా కంది శివారులోని ఐఐటి హైదరాబాద్ కు రానున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా జిల్లా ఉన్నత అధికారులతో శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లో కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉపరాష్ట్రపతి పర్యటన సజావుగా జరిగేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు ఇతర ఏర్పాటలో ఇలాంటి లోటుపాట్లు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా ఐఐటి హైదరాబాద్ ప్రాంతాన్ని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని జిల్లా ఎస్పీకి కలెక్టర్ ఆదేశించారు. ఉపరాష్ట్రపతి వచ్చి వెళ్లే వరకు ఐఐటి ప్రాంగణంలో డ్రోన్ కెమెరాలు ఇతర ఫ్లయింగ్ పరికరాల వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ నియంత్రణ వాహనాల సౌకర్యం వేదిక ఏర్పాటు వంటి విషయాలను ఆయా శాఖల అధికారులు ప్రత్యేకంగా పరిగణించాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ, రవాణా శాఖ కలిసి పూర్తిస్థాయి భద్రతా ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఐఐటి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు ట్రాఫిక్ నియంత్రణ ప్రోటోకాల్ పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు .మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత పర్యటన దేశాలను పరిశుభ్రంగా ఉంచడం పర్యావరణహిత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఐఐటి హైదరాబాదులో నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు కార్యక్రమానికి హాజరై అధికారులకు ప్రత్యేక గైడ్లైన్ సిద్ధం చేయాలని సూచించారు. ఆహార భద్రత వైద్యశాఖ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు కలెక్టర్ వివరించారు. అగ్నిమాపక నివారణకు ఐఐటి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పైరేట్స్ సేఫ్టీ చెక్ నిర్వహించాలని ఫైర్ టెండర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఉపరాష్ట్రపతి ఇతర విఐపి లకు అందించబోయే ఆహార పదార్థాలను ముందుగా టెస్టు చేసి అప్రూవ్ చేయాలనీ ఆదేశించారు. ఐఐటీ ప్రాంగణంలో సీసీటీవీ ల మానిటరింగ్ ముఖ్యమైన ప్రాంతాల్లో హై రిజల్యూషన్ కెమెరాల ఏర్పాటు తదితర పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 28 ( సిరి న్యూస్ ):** పోతిరెడ్డి పల్లి జడ్‌పిహెచ్‌ఎస్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల చేత సైన్స్ ప్రాజెక్ట్ ను తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులకు సైన్స్ అంశాల పైన క్విజ్ కార్యక్రమాన్ని, అదేవిధంగా ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజేతలను జడ్జిలచేత నిర్ణయించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి విచ్చేసి పిల్లలు సైన్స్ పట్ల ఏ విధంగా అవగాహన కలిగిఉండాలి, సైన్సులో ఎదగడానికి పాఠశాల ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్, విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యత , నిత్యజీవితంలో సైన్స్ యొక్క అంశాలను ఏ విధంగా అవగాహన చేసుకుని సమస్యలను సాధించుకోవటంలో ఎటువంటి మెలకువలు కలిగి ఉండటానికి సై న్స్ ఎంత ముఖ్యమో వివరించటం జరిగింది. ఇందులో సైన్స్ ఉపాధ్యాయులు శ్రీ రాజశేఖర్, లావణ్య , రాములు, రేణుకా మరియు ఇతర పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడమైనది.

## చేగుంటలో...




**చేగుంట, ఫిబ్రవరి 28 (సిరి న్యూస్):** నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ జయంతి సందర్భంగా మండలంలో ఉన్నపలు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్‌డే నిర్వహించారు. చందాయిపేట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లను ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్ తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలలో ఎంతో విజ్ఞానం దాగి ఉందని వీరే రేపు కాబోయే శాస్త్రవేత్తలని,ఇప్పుడు ప్రతిదీ ఇది ఎలా వచ్చింది?ఏ విధంగా పనిచేస్తుంది అనేటువంటి ఆలోచనలతో జీవించేటటువంటి వారు రేపు కాబోయే శాస్త్రవేత్తలు అని అన్నారు.విద్యార్థులు తరగతి గదిలో చదువుకున్నటువంటి పుస్తకాలు విషయాలను నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగించాలో విద్యార్థుల నేర్చుకుంటారు. విద్యార్థినివిద్యార్థులు 280సైన్స్ఎగ్జిబిట్లనులను పాఠశాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, సౌజన్య, నర్సిములు, విఠల్ రెడ్డి, సిద్దిరాములు, స్వప్న, సలీం,శ్రీనివాస్, బంగారయ్యా, వీణ,రాములు, గిరిధర్,అజిత తదితరులు పాల్గొన్నారు.

# మూఢ నమ్మకాలపై అవగాహన



**సంగారెడ్డి, ఫిబ్రవరి 28 ( సిరి న్యూస్ ):** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జడ్పిహెచ్ఎస్ ఎద్దుమైలారం పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బాలయ్య, చే సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాలయ్య, గౌరవ అధ్యక్షులు సోమ శేఖర్, జాన్ పాల్, జిల్లా కోశాధికారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు, ముఖ్య అతిథులుగా ఎంఈఓ జోగప్ప, జాతీయ సైన్స్ కాంగ్రెస్ కమిటీ లైఫ్ మెంబర్ వెంకటేశ్వర్లు, హాజరయ్యారు ఈ కార్యక్రమంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత విద్యార్థుల్లో, ఇటు ప్రజల్లో ప్రచారం చేయడం, సైన్స్ యొక్క ఆవశ్యకత , నిజజీవితంలో ఉపయోగించటలో జెవిపి కృషి అభినందనీయమని, నేషనల్ సైన్స్ కాంగ్రెస్ లైఫ్ మెంబెర్ వెంకటేశ్వర్లు అభినందించారు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గైని. బాలయ్య మాట్లాడుతూ ఇంతవరకు విజ్ఞాన రంగంలో నోబెల్ ప్రైజ్ సి.వి. రామన్ మొదటి, చివరి వారే అవడం విచాకరం, చిన్న చిన్న దేశాలు 8,,9 నోబెల్ బహుమతులు శాస్త్ర రంగంలో పొందడం, ఇప్పటికి మనదేశం 150కోట్ల జనాభా ఉన్న సైన్స్ పరంగా వెనుకబాటులో ఉన్నాం, మూఢ నమ్మకాలూ, ఆశాస్త్రీయ భావాలు, ప్రజలలో అలవాటు చేసి రాజకీయ నాయకులు వారి పబ్బం గడుపుతు న్నారు.అనంతరం మూఢ నమనకాలపై ప్రదర్శనలు, బాలయ్య, ప్రశాంత్ నిర్వహించారు మంటతో శరీరంపై రుద్దుకోవడం, విద్యార్థుల శరీరంపై న, మట్టిలో మంటలు మండించడం, నీళ్లలో మంటలు పుట్టించడం, మోకాళ్ళలో మొలలు తీయడం,గాజు పెంకులపై విద్యార్థులను నడిపించడం, మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 (సిరి న్యూస్) :**ఖేడ్ ఆర్టీసీ డిపోలో ఇద్దరు ఉద్యోగస్తులు పదవి విరమణ పొందారు. ఏడిసి మంగలి రాములు, మెకానికల్ కే సత్యనారాయణ, రిటైర్మెంట్ పదవి విరమణ పొందారు. ఈ ఇద్దరికి డిపో మేనేజర్ మల్లేషయ్య ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ వాళ్లు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఎవరికైనా ఉద్యోగ విరమణ తప్పనిసరి అని ఉన్నారు. డిపోలో ఉద్యోగస్తులందరూ వారికి ఘనంగా సన్మానించి వాళ్లకు గిఫ్టు డిపో మేనేజర్ మల్లేష్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ ట్రాఫిక్ నందులాల్, ఆఫీస్ సూపరెండెంట్ ప్రవీణ్ కుమార్, డిపో స్టాఫ్ వారికి సన్మానించి వాళ్లు చేసిన సేవలు కొనియాడారు.

# ఆట వస్తువుల బహూకరణ



**మెదక్ రూరల్, ఫిబ్రవరి 28 సిరి న్యూస్:** రేగోడు మండల పరిధిలోని యుపిఎస్ ఆర్. ఇటిక్యాల గ్రామ పాఠశాలకు రూ.6వేల విలువైన ఆట వస్తువులను సాఫ్ట్వేర్ ఇంజినీర్ దీక్షిత్ రెడ్డి పాఠశాల విద్యార్థులకి అందించారు. ఈ కార్యక్రమం లో .ఎచ్ యం శ్రీనివాస్ . దీక్షిత్ రెడ్డి ని అభినందించారు. దీక్షిత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూ పాటూ ఆటలలోనూ నైపుణ్యత పెంచుకోవాలని స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంధ్య రెడ్డి,వెంకటేశంలు పాల్గొన్నారు.

# పవిత్రమైన మంజీరా నదిని కాపాడుకుందాం



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 28 సిరి న్యూస్:** నాగరికత పురుడుపోసుకుంది నదీ పరివాహక ప్రాంతంలోని నదులు పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎర్త్ లీడర్ నాగల్ గిద్ద, మండలం ముక్టపూర్ గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త పాలడుగు జ్ఞానేశ్వర్ అన్నారు. శుక్రవారం నాడుసంగారెడ్డి మండల పరిధి పసల్వాది సమీపంలో నదిలో ప్లాస్టిక్ తొలగించడం జరిగింది. ఒకేసారి వాడి పడవేసే ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రజలందరూ నిషేధించాలని ఈ ప్లాస్టిక్ మైక్రో ప్లాస్టిక్ గా మారి నీటిలో కలిసి జీవవైద్యానికి పెను ప్రమాదంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. మంజీరా నది పరివాహక ప్రాంతంలోని గ్రామ ప్రజలందరూ కూడా నది స్వచ్ఛత కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.

# చైర్మన్ ను కలిసిన మాల మహానాడు నాయకులు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 28 ( సిరి న్యూస్):** ఎస్సీ వర్గీకరణ అంశంపై హైదరాబాద్ బిఆర్కే భవన్‌లో ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శమీమ్ అక్తర్‌ను కలిసి సం గారెడ్డి జిల్లా తరపున డాక్టర్ జనార్దన్, పంబల్ల దుర్గాప్రసాద్, విజయరావు, మొగులయ్య,మల్లేశం, శ్రీనివాస్ లు మెమోరాండం సమర్పించి నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు రిజర్వేషన్లను, విద్యా ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలను పొందిన వారిని ప్రత్యేక గ్రూపుగా, ఇప్పటి వరకు ఎలాంటి లబ్ధి పొందని వారిని ఒక గ్రూపుగా చేసి ఇప్పుడున్న 15% రిజర్వేషన్ ను 22% శాతాలకు పెంచుతూ, ఇట్టి అదనపు 7% శాతాన్ని ఇప్పటివరకు లబ్ధి పొందని వారికి లబ్ధి చేకూరే విధంగా కమిషన్ గాని, ప్రభుత్వాలు గాని చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపినారు.

# చౌటకూర్ ఎంపీపీ కార్యాలయం తనిఖీ




**చౌటకూర్, ఫిబ్రవరి 28 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి శుక్రవారం చౌటకూర్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని జడ్పీ సీఈవో అధికారులను ఆదేశించారు. మండలంలోని తాడ్ దాన్ పల్లి గ్రామంలో రోడ్డు పక్కన గత కొన్ని రోజులుగా ఉన్న మురుగుగుంతను మూసివేయాలని పంచాయతీ కార్యదర్శి సిద్ధమ్మ ను ఆదేశించారు. సీఈఓ వెంట ఎంపీడీవో కే.శంకర్, పిఆర్ ఏఈ శశి కుమార్, పంచాయతీ కార్యదర్శి సిద్ధమ్మ, జూనియర్ సహాయకులు పిత్రం పాల్గొన్నారు.

# ఆటో, బైక్ ఢీ: ముగ్గురికి గాయాలు



**కొల్చారం సిరి న్యూస్ 28 సిరి న్యూస్:** అతివేగంగా బైక్ నడుపుతున్న వ్యక్తి ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఒకరికి తీవ్ర గాయాలు కాగా ఆటోలో ప్రయాణిస్తున్న ఇరువురికి స్వల్ప గాయాలు అయినట్టు పోలీసులు తెలిపారు. శుక్రవారం నాడు మండల పరిధిలో పోతంశెట్టిపల్లి చౌరస్తా టి.జంక్షన్ వద్ద.. ఏడుపాయలకు వెళ్లే మెదక్- హైదరాబాద్ ప్రధాన రహదారి వద్ద, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న చిట్కుల్ తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు బైక్ పై ఎదురుగా వస్తున్న ఆటోను అతివేగంగా ఢీకొనడంతో ఆటో బోల్తా పడిపోయింది చిట్కుల్ తాండకు చెందిన మలోవత్ కిరణ్22 సిద్ధార్థ్ తీవ్ర గాయాలు కావడంతో 108 సాయంతో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి కూడా గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

# హామీలు అమలులో ప్రభుత్వం విఫలం



▪ బిజెపి పట్టభద్రుల అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి

**ఝరాసంగం, ఫిబ్రవరి 28 (సిరి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి పట్టభద్రుల అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలకు ఎంతో ఒత్తిడికి గురిచేశారని, దాని అధిగమించి పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు నెలకు ఉద్యోగ భృతి ద్వారా రూ, 4 వేలు ఇస్తామని ఇప్పటి వరకు అందజేయలేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రెండు లక్షల ఉద్యోగాల హామీ మరిచిన అధికార పార్టీ విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి, మండల అధ్యక్షులు విశ్వనాథం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా వార్షికోత్సవ వేడుకలు

▪ పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి




**నారాయణఖేడ్, ఫిబ్రవరి 28 (సిరి న్యూస్):** వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు ఆచార్య జయశంకర్ డిగ్రీ కళాశాల నారాయణ ఖేడ్ ఆధ్వర్యంలో 11 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థినులు కేవలం చదువు పై మాత్రమే శ్రద్ధ చూపించాలని ప్రేమ పేరుతో మోసపోయి చక్కని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,మిమ్మల్ని కనిపెంచిన తల్లిదండ్రుల ఆశలను మీకు విద్యా బుద్ధులు నేర్పిన గురువుల ఆశయాలను వమ్ము చేయకుండా బంగారు భవితకు మార్గం వేసుకోవడానికి ఇదే సరైన సమయం అని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు చక్కని మార్గదర్శనం చేసారు.. ఈ కార్యక్రమానికి డీ 16 విన్నర్ రాజ్ కుమార్, రంజిత్ లు విచ్చేసి తమ ప్రదర్శనతో విద్యార్థులను అలరించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**నారాయణ్‌ఖేడ్, ఫిబ్రవరి 28 సిరి న్యూస్** :నారాయణాఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన పి. కిష్టయ్య కు అత్యవసర చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2.5లక్షల సీఎం సహాయ నిధి చెక్కును ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్ కూతురు శివాని షెట్కార్ బాధితుడి కుటుంబ బంధువు బాలరాజ్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని తెలిపారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని
# దేశ వ్యాప్తంగా సెలవుదినంగా ప్రకటించాలి

• లోక్ సభ స్పీకర్‌కు వినతి పత్రం అందజేత



**సంగారెడ్డి, ఫిబ్రవరి 28 ( సిరి న్యూస్ ):** భారతదేశంలో 15 కోట్ల జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి దేశవ్యాప్తంగా సెలవుదినంగా ప్రకటించాలని, శ్రీ శ్రీ శ్రీ సంత్ తపస్వి రామ్ రావ్ మహారాజ్ కు భారత రత్న ప్రకటించాలని దేశ రాజధాని న్యూఢిల్లీ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కి, మహారాష్ట్ర నేల,నీటి సంరక్షణ శాఖ మంత్రి వర్యులు సంజయ్ రాథోడ్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంగం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రామచందర్ నాయక్, దుందిగల్ కౌన్సిలర్ శంకర్ నాయక్, ఉమ్మడి మెదక్ జిల్లా బంజారా గిరిజన నాయకులు దారావత్ గణపతి రిటైర్డ్ సబ్ రిజిస్టార్, కొర్ర రవీందర్ నాయక్, అమర్ నాయక్, మాలోత్ వెంకటేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ రాజు రాథోడ్, లకావత్ రమేష్ నాయక్, గోవర్ధన్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

■ జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




**సంగారెడ్డి, ఫిబ్రవరి 28 ( సిరి న్యూస్):** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మార్చ్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. చెన్నూరి రూపేష్ఒక ప్రకటనలో తెలిపారు.. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

■ సీఐ వెంకటరాజా గౌడ్, తహసిల్దార్ రజనీకుమారి



**రామయంపేట ఫిబ్రవరి 28 (సిరి న్యూస్):** విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువులు ఒక కీలక దశ అని ఇంటర్మీడియట్ లోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఒక మంచి ఆలోచనతో పునాదులు వేసుకోవాలని రామాయంపేట సిఐ వెంకట రాజాగౌడ్ రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి అన్నారు.శుక్రవారం నాడు రామాయంపేట లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన స్నేహ విద్యాసంస్థల 3వ వార్షికోత్సవంలో వారు పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య కీలక దశ అని ఇంటర్మీడియట్ లో విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలనితద్వారావిద్యనేర్పినగురువులకుతల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని అన్నారు.తల్లి దండ్రులు ఖచ్చితముగా విద్యార్థులకు బీటెక్ లో మంచి ఉత్తీర్ణత సాధించేవరకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు.అప్పుడే విద్యార్థులు తమభవిష్యత్తుపైపట్టుసాధిస్తారనిఅన్నారు.సీఐ వెంకట రాజాగౌడ్ మాట్లాడుతూ మొబైల్ వాడకంద్వారావిద్యార్థులకుమంచిచెడురెండు లాభాలు ఉంటాయనికానీవిద్యార్థులుమంచిని గ్రహించి చెడును వదిలేయాలన్నారు. తల్లి దండ్రు లకు గురువులకు సమాజంలో మంచి పేరు రావాలంటే విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ కీలకమని ఇంటర్మీడియట్ లో మంచిగా కష్టపడిఉన్నతఫలితాలుసాధించిఒకడాక్టర్ఒక ఇంజనీర్ ఒక పోలీస్ ఆఫీసర్ కావాలని విద్యార్థులకుసూచించారు.

స్థానిక తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులు కష్టపడి చదువుకొని తమను కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకుమంచిజీవితాన్నిఇవ్వాలనిఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ విద్య సంస్థల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందంపాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఎంపీడీవోగా కృష్ణమూర్తి బాధ్యతల స్వీకరణ

**మనోహరాబాద్, ఫిబ్రవరి 28 సిరి న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి ఇంచార్జ్ అధికారిగా శుక్రవారం కృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి పదవీ విరమణ పొందుతున్నందున ఇదే కార్యాలయంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నకృష్ణమూర్తికి ఇంచార్జ్ బాధ్యతలనుఅప్పగించారు.కృష్ణమూర్తిమాట్లాడుతూఅన్నిశాఖల అధికారులతోసమన్వయంతోపనిచేస్తానని ఆయనతెలిపారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**రామయంపేట ఫిబ్రవరి 28 (సిరి న్యూస్)** : రామాయంపేట మంజీరా విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక మండల విద్యాధికారి శ్రీనివాస్ డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ రాజీ రెడ్డిలు సైన్స్ ఎగ్జిబిషన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి బాలలలో ఎంతో విజ్ఞానం దాగి ఉందని వీరే రేపు కాబోయే శాస్త్రవేత్తలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు 280 సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఇందులో భాగంగా ఏఐ రోబో, చంద్రయాన్ 3 , చంద్రమండలం, ఎర్త్ క్వేక్ అలారం ఫైర్ ఇంజన్,హైడ్రాలిక్ కార్ ,చేనేత పనివారు, బీడీ కార్మికులు దారంను చేతితో చుట్టడానికి బదులుగా హైడ్రాలిక్ మిషన్ ద్వారా చుట్టడం చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ప్రిన్సిపల్ సురేష్ కుమార్, కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి, వాసవి ప్రిన్సిపల్ సురేష్కుమార్ ,సుధాకర్, శ్రీశైలం, సాగరిక రమ్య , శ్రీనీత అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# 3 నుంచి హనుమాన్ దీక్షలు ప్రారంభం



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 28 (సిరి న్యూస్):** మార్చి 3 నుంచి చారిత్రాత్మకమైన కొండాపూర్ హనుమాన్ ఆలయంలో హనుమాన్ దీక్షలు ప్రారంభం కానున్నాయి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం కొండాపూర్ హనుమాన్ తాండాలోని అటవీ ప్రాంతంలో హనుమంతుడు భారీ రాతిపై స్వయంభుగా వెలిశాడు. 1660 శతాబ్దంలో సమర్థ రామదాసు కోరిక మేరకు హనుమంతుడు కొండాపూర్ లో వెలసినట్టు చరిత్ర చెబుతోంది. గత రెండు దశాబ్దాలుగా కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి అఖిల భారత సాధుసంతుల తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి సంగ్రామ్ మహారాజ్ ఆధ్వర్యంలో వందలాదిమంది హనుమాన్ దీక్షలను స్వీకరిస్తున్నారు. ఈనెల మూడున మండల దీక్షలు ప్రారంభం కానున్నాయి. హనుమాన్ దీక్ష దారులు పసుపు రంగు దోతిని కాషాయం రంగు షర్ట్ ను ధరించి 41 రోజులు నియమ నిష్ఠలతో దీక్షలు చేపట్టిన అనంతరం హనుమాన్ జయంతి రోజు ఆలయం ఆవరణలో నిర్వహించనున్న శ్రీరామ జయ రామ జయ జయ రామ హోమం అనంతరం విరమించనున్నారు. మండల దీక్షలు చేపట్టనున్నవారు మార్చి మూడున ఉదయం 6 గంటలకు కొండాపూర్ మందిర్ కు చేరుకోవాలని సంగ్రామ్ మహారాజ్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు పూర్తి వివరాల కోసం 9346907537 నెంబర్లో సంప్రదించాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా జీవితంలో ఒక్కసారి హనుమాన్ దీక్షలను చేపడితే మోక్షం లభిస్తుందని సంగ్రామ్ మహారాజు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 (సిరి న్యూస్):** మనూరు మండల పరిధిలోని మనూరు తాండాకు చెందిన వసంత్ నాయక్కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం నాడు స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు వసంత్ నాయక్ రూ.25 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధారెడ్డి, బెల్లాపుర్ మాజీ సర్పంచ్ దిగంబర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండంబావిలోని శివలింగానికి ప్రత్యేక పూజలు



**సదాశివ పేట , ఫిబ్రవరి 28 (సిరి న్యూస్):** మహా శివ రాత్రి సందర్భంగా సదాశివపేటలో ప్రతి సంవత్సరం లాగే శివ రాత్రి మరుసటి రోజున జానకి రఘు నాథ స్వామి గుండం బావిలోని శివ లింగానికి నరసింహారావు కుల కర్ణి ఆధ్వర్యంలో లింగోద్భవ కాలంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మనోహర్, రామ్ రెడ్డి, రాజశేఖర్, శశి రాజు, రామశర్మ, శివకుమార్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన గమతకి



**ఝరాసంగం, ఫిబ్రవరి 28 సిరి న్యూస్:**దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కేతకి ఆలయానికి భక్తజనం పోటెత్తి తరలి రావడంతో కేతకి ఆలయ పరిసరలు శివనామ స్మరణతో మార్మోమోగాయి.శుక్రవారం తెల్లవారుజామున అగ్నిగుండం,స్వామి వారికి అభిషేకం , శ్రీ పార్వతి సమ్మేత సంగమేశ్వర వారి కల్యాణోత్సవం రాత్రి స్వామివారి విమాన రథోత్సవం పల్లకి సేవ తదిత కార్యక్రమాలు నిర్వహించారు. కేతకి బ్రహ్మోత్సవాలను మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన భక్తులు తరలివచ్చారు.వేలాది మంది భక్తులు స్వామివారి సన్నిధిలో మొక్కులు తీర్చుకున్నారు. అగ్నిగుండాలు ఏర్పాటు చేశారు.భక్తులు ఓం నమశివాయ నామస్మరణలతో అగ్నిగుండంలో నుండి నడిచారు.ఈ అగ్నిగుండంలో నుండి నడిచేందుకు భారీ సంఖ్యలో భక్తులు అగ్నిగుండాల చుట్టూ గుంపులు గుంపులుగా చేరుకొని తిలకించారు.మహోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## సగర సంఘం రెండవ బేడ నూతన కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షులు మర్కు అజేష్ సగర



కోశాధికారి రేవెల్లి వినయ్ సగర

**రామయంపేట ఫిబ్రవరి 28 (సిరి న్యూస్):** రామయంపేట పట్టణంలోని శ్రీ చిత్తారమ్మ దేవాలయంలో సగర సంఘం రెండో బేడ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మర్కు అజేష్ సగర, ఉపాధ్యక్షులుగా మాసాయిపేట చంద్రం సగర, ప్రధాన కార్యదర్శిగా మర్కు శ్రీకాంత్ సగర, సహాయ కార్యదర్శిగా దోమకొండ కిషోర్ సగర, కోశాధికారిగా రేవెల్లి వినయ్ సగర లను ఏకగ్రీవంగా సగర సంఘం రెండో బేడ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు సంఘం బాధ్యతలను అప్పగించి నందుకు మేము ఎల్లవేళలా సంఘానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మాకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏడుపాయల జాతరకు వచ్చిన భక్తుడు అదృశ్యం



**కొల్చారం ఫిబ్రవరి 28 సిరి న్యూస్ :**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బాగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పేర్ల పెంటయ్య (42) శివరాత్రి నాడు ఇంటి నుండి ఏడుపాయల జాతరకు వచ్చినట్లు, తర్వాత ఇంటికి రాకపోవడంతో బంధువుల వద్ద, స్నేహితుల వద్ద వెతకగా ఆచూకీ లభ్యం కాకపోవడంతో, కొల్చారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. పెంటయ్య అదృశ్యంపై భార్య లక్ష్మి, తమ్ముడు కొల్చారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బంధువులు తెలిపారు.వ్యక్తి ఎక్కడైనా కనిపిస్తే 7032423857, 9346153018 ఈ నెంబర్లకు సంప్రదించాలని భార్య లక్ష్మీ కోరారు.

## చండూర్ రథోత్సవంలో పాల్గొన్న సునితా రెడ్డి



**చిలిపిచెడ్ ఫిబ్రవరి 28 (సిరి న్యూస్):** మహాశివరాత్రి పండగ సందర్భంగా చండూరు గ్రామంలో 4 రోజుల పాటు జరిగే రామలింగేశ్వర జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఈ రామలింగేశ్వర దేవాలయం శాలివాహన శకంలో అనాటి సర్వేజనా చక్రవర్తి భూలోకమల్ల మహారాజు స్వయంభు రామలింగేశ్వర ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. ఆనాటి పరిపాలన దీశులు రామేశ్వర దేవాలయంగా నామకరణం చేసినప్పటికీ రానురాను ప్రస్తుతం శ్రీ రామలింగేశ్వర దేవాలయముగా పిలువబడుతుంది. ఈ దేవాలయం నిర్మించి సుమారు 900 సంవత్సరాలు పూర్తి అయిన ది. గ్రామంలో జాతర 4 రోజుల పాటు జరుగుతుంది మొదటి రోజు, అభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం రెండవ రోజు బండ్ల ఊరేగింపు మరియు అన్నదాన కార్యక్రమం అయినది మూడవ రోజు అనగా శుక్రవారం రథోత్సవం జరిగింది. ఈ రథోత్సవం లో సునితా లక్ష్మారెడ్డి పాల్గొన్నది, రామలింగేశ్వర స్వామి దర్శనం అనంతరం సునితా రెడ్డి మాట్లాడుతూ శివరాత్రి కి ప్రతి సంవత్సరం రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకుంటాను. భగవంతుని ఆశీర్వాదంతో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాను అని అన్నారు భక్తులు ఓం నమో శివాయ అంటూ రథంను లాగారు. ఈ రథోత్సవంలో జగన్ రెడ్డి , నరేందర్ రెడ్డి, కిషన్ రెడ్డి, జైరాం రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు భక్తులు పాల్గొన్నారు.

## మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి



**మెదక్ టౌన్, ఫిబ్రవరి 28(సిరి న్యూస్):** ముస్లిం మైనారిటీల అత్యంత పవిత్ర మాసం రంజాన్ మార్చి 2వ తేదీన ప్రారంభమౌతున్న దృష్ట్యా ఒక నెల మసీదుల వద్ద పారిశుధ్య, నీటి వసతి, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేటట్టు ఏర్పాట్లు చేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మెదక్ మున్సిపల్ ప్రత్యేక అధికారి మంచు నగేష్ కు శుక్రవారం మెదక్ మిల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. తగిన ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మిల్లీ కౌన్సిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఒమర్ ఖాన్, జాయింట్ సెక్రటరీ మహ్మద్ రియాజుద్దిన్, మీడియా స్పోక్ పర్సన్స్ జుబేర్ అహ్మద్, సాదత్ అలీ జకి, మరియు నదీమ్ ఖాన్, మహ్మద్ యూసుఫ్ అలి తదితరులు పాల్గొన్నారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిని మెదక్ మిల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలిసి వినతపత్రం అందజేశారు. రంజాన్ మాసం సందర్భంగా రాత్రి వేళలో ప్రత్యేక ప్రార్థనలుంటాయని రాత్రి వేళల్లో షాపులు ,హోటల్స్ ను తెరిచి ఉండే విధంగా అనుమతి ఇవ్వాలని, సాయంత్రం ఉపవాసం విరమించే (ఇఫ్తార్) సమయం లో పండ్లు ఫలహారాలు తీసుకునేటప్పుడు దుకాణాల వద్ద రద్దీ ఉంటుంది. ట్రాఫిక్ పోలీస్ లు చలాన్లు వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. పట్టణ సీఐ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటారని ఎస్పీ తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో మిల్లి కౌన్సిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఒమర్ ఖాన్ , జాయింట్ సెక్రటరీ మహ్మద్ రియాజుద్దీన్, మీడియా స్పోక్ పర్సన్స్ జుబేర్ అహ్మద్, సాధత్ అలి జకి, మరియు నదీమ్ ఖాన్, మహ్మద్ యూసుఫ్ అలి పాల్గొన్నారు.

## సప్తాహ మహోత్సవానికి ముస్తాబైన వీర హనుమాన్ ఆలయం

**అందోల్, ఫిబ్రవరి 28 సిరి న్యూస్ :** అందోల్ గ్రామానికి 3 మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మూడు గుంటల వీర హనుమాన్ ఆలయం శనివారం నుంచి జరిగే సప్తహ మహోత్సవాలకు ముస్తాబయింది, ఈ ఆలయానికి 50 ఏళ్ల చరిత్ర ఉందని అక్కడి భక్తులు పూజారి చెప్తున్నారు. విశాలమైన అడవి ప్రాంతంలో వీర హనుమాన్ అంతేకాకుండా శివాలయం కూడా అక్కడ ఉంది, మూడు గుంటల వీర హనుమాన్ గా, శివాలయానికి లింగమయ్య ఆలయంగా, సాలగ్రామ ఆలయంగా అక్కడి ప్రజలు చెబుతున్నారు, సప్తహ మహోత్సవం సందర్భంగా, జహీరాబాద్, నారాయణఖేడ్, నిజామాబాద్, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరవుతున్నారు. శనివారం, మంగళవారం, అమావాస్య రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు, చుట్టుపక్కల 200 గ్రామాల ప్రజలు స్వామివారికి దర్శించుకోవడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని ఆలయ పూజారి పీఠాధిపతి రాము అన్నారు.

